ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.8

ANDHRAJYOTHY

నల్లగొండ

5

గురువారం 10 అక్టోబరు 2024



బంగారం తాపడం పనులు షురూ

- రాగిరేకులను చెన్నైకు తరలించిన అధికారులు
- బంగారం తాపడంకోసం రూ.3.90కోట్లు ఖర్చు

7



విమానగోపురానికి బంగారు తాపడం కోసం చెన్నైకి తరలిస్తున్న రాగిరేకులు

ఉపాధ్యాయుల కోలాహలం



ఎన్జీ కళాశాల మైదానంలో ఉపాధ్యాయుల సందడి

నూతన ఉపాధ్యాయుల భావోద్వేగాలకు జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల వేదికగా మారింది. ఉద్యోగం సాధించిన వారు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొని ఆనందం పంచుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నుంచి బుధవారం హైదరాబాద్‌లో ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు బస్సులలో ఎన్జీ కళాశాల నుంచి బయలుదేరి తరలివెళ్లారు.

ఎన్జీ కళాశాల మైదానంలో పెద్దల ఆశీర్వాదం తీసుకుంటున్న ఉపాధ్యాయురాలు

సరస్వతి దేవిగా అమ్మవారు



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌లో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు.

వైభవంగా బతుకమ్మ



జిల్లావ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. జిల్లాకేంద్రంలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ కార్యాలయంలో మహిళలు అందంగా ముస్తాబు చేసిన బతుకమ్మలను ఒక దగ్గర చేర్చి బతుకమ్మ ఆడిపాడారు.



వంతెన లేకపోవడంతో బురద నీటిలో ఇబ్బందులు పడుతూ వెళుతున్న గ్రామస్థులు

ఆ ఊరి ప్రజలను ఆరు దశాబ్దాలుగా వాగు కష్టాలు వెంటాడుతున్నాయి. ఎన్నికలు వస్తే చాలు సమస్యను పరిష్కరిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప, ఎన్నికలు పూర్తయ్యాక పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నాయకుల మాటలు విని గ్రామస్థులు అలసిపోయారు. వాగు లేకపోవడంతో ఊరి నుంచి మండలకేంద్రానికి చేరుకోవడానికి రోగులు, వృద్ధులు, గర్భిణులు, విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు. నల్లగొండ జిల్లాకేంద్రానికి కేవలం 20కిలో మీటర్ల దూరంలో ఉన్న మునుగోడు మండలానికి చెందిన సోలిపురం గ్రామస్థుల వ్యథ.

- నల్లగొండ

నిరీక్షణ

వంతెన కోసం 60ఏళ్ల

- సోలిపురం బాధ.. కష్టాల వ్యథ
- 60 ఏళ్లుగా వంతెనకు నోచని గ్రామం
- మునుగోడు ఉప ఎన్నిక ముందు హామీతో హడావుడి
- వంతెన నిర్మిస్తామని నాయకుల గప్పాలు
- వర్షాలతో వాగు పొంగితే రాకపోకలు బంద్

వర్షాకాలంలో సోలిపురం చెరువులోకి వరద వస్తే, ఆ నీరు గ్రామానికి వెళ్లే రోడ్డుపై పారుతుంది. దీంతో మునుగోడు, సోలిపురం గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. గ్రామంలో సుమారు 650మందికి పైగా జీవనం సాగిస్తున్నారు.వాగులో మట్టిరోడ్డు ఉండడంతో వర్షంవస్తే బురదమయమై ఇబ్బందులు ఎదురవుతుంటాయి. వాస్తవానికి గ్రామానికి మునుగోడుకు మధ్య నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. వంతెన లేకపోవడంతో మండలకేంద్రానికి చేరుకోవడానికి చండూరు మండలం బోడంగిపర్తి గ్రామం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అదనంగా మరో ఐదు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.

కొబ్బరికాయ కొట్టి.. శంకుస్థాపన చేసి..

మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నిక సందర్భంగా మంత్రులు కేటీఆర్, జగదీ‌శ్‌రెడ్డి సోలిపురం గ్రామంలో పర్యటించారు. గ్రామానికి వంతెన మం జూరు చేయాలని గ్రామస్థులు వారికి తమ కష్టాలు విన్నవించారు. గ్రామానికి పక్కా రహదారితోపాటు వాగుపై వం తెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కొత్త ప్రభుత్వం వచ్చినా సమస్య పరిష్కారం కాలేదు.

బ్రిడ్జి నిర్మాణంకోసం అడ్మినిస్ట్రేషన్ ఆమోదం ఉన్నా?

సోలిపురంలో బ్రిడ్జి నిర్మాణంకోసం నీటి పారుదల శాఖ, క్యాడ్ డిపార్ట్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆమోద ఉత్తర్వులు ఆటకెక్కాయి. 2023, ఆగస్టు 23న ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు టెండర్ల ప్రక్రియ చేపట్టలేదు. హైదరాబాద్ నీటిపారుదల శాఖ ఇంజనీర్ డిపార్ట్‌మెంట్ చీఫ్(జనరల్) ఉత్తర్వులు ఇచ్చినా వంతెన నిర్మాణంకోసం టెండర్ల ప్రక్రియ కొనసాగించలేదు. సోలిపురం బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.40కోట్ల కేటాయింపుకోసం పరిపాలన ఆమోదం ఇవ్వాలని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినా ఇప్పటివరకు ఆర్థికశాఖ నుంచి నిధుల కేటాయింపుపై స్పష్టతలేదు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చినా ఉపయోగం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అనేకసార్లు ఐబీ, ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోతోందని పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సోలిపురం గ్రామంలో బ్రిడ్జి నిర్మాణంకోసం టెండర్లను ఆహ్వానిస్తుందా? లేదా? అనేది వేచి చూడాల్సిందే.



బైక్‌పై ఇలా బురదలో వెళ్లాల్సిలందే..

టెండర్ ప్రక్రియకు అనుమతి రావాల్సి ఉంది

సోలిపురం గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం కోసం పరిపాలన అనుమతులువచ్చాయి. టెండర్‌ప్రక్రియకు అనుమతులు రావాల్సి ఉంది.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన టెండర్ల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే టెండర్ల అనుమతులు వస్తాయి.

- కె. మనోహర్, ఐబీ, ఈఈ.

మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



జిల్లాకేంద్రం పరిధిలోని ఆర్జాలబావి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్‌ను పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, అక్టోబరు 9: రైతులకు ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా మూడు రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాలో ధాన్యం విక్రయించిన డబ్బులు జమ చేస్తామని రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవా రం జిల్లాకేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో గత సీజన్‌లో సైతం ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపు లు చేసినట్లు గుర్తుచేశారు. వానాకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బందులు కలిగినా, సెల్:9963407064కు తెలపాలన్నారు. ఎస్ఎల్‌బీసీ ఇంజన్ రిపేర్‌కు వస్తే అమెరికా నుంచి దానికి సంబంధించిన విడి భాగాన్ని తెప్పించామని, డిసెంబర్‌లో పనులు మొదలు పెట్టి రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆలకుంట్ల నాగ రత్నంరాజు, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ హరీష్, జేడీఏ శ్రవణ్, మార్కెటింగ్ ఏడీ ఛాయదేవి, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం

నల్లగొండ స్పోర్ట్స్: క్రీడా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఖేలో ఇండియా ఉమెన్ ఖోఖో రాష్ట్రస్థాయి జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం జరిగిన ఎంపిక పోటీలకు ఉమ్మడి 10 జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన జూనియర్, సబ్ జూనియర్ విభాగంలో 30మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపికచేశారు. ఈ నెల 16, 17 తేదీల్లో తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్ ఖయ్యూంబేగ్ పాల్గొన్నారు.

ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణది

నల్లగొండ, అక్టోబరు 9: ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణ ప్రజలదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నేడు నిర్వహించే సదస్సుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగను ప్రభుత్వం తొమ్మిది రోజులపాటు వైభవోపేతంగా నిర్వహించిందని తెలిపారు.

నేడు సద్దుల బతుకమ్మ



నల్లగొండ, అక్టోబరు 9: సద్దుల బతుకమ్మ వేడుకలకు జిల్లా ముస్తాబైంది. మహిళలు వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మను ఘనంగా జరుకునేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొమ్మిది రోజులపాటు రోజుకోరూపంలో కొలిచిన బతుకమ్మను చివరి రోజున సత్తుపిండి, పెరుగన్నం, పులిహోర మలిద ముద్దలు, కొబ్బరన్నం నైవేద్యంగా సమర్పించి సద్దుల బతుకమ్మ రూపంలో గురువారం జిల్లా అంతటా గంగమ్మ ఒడికి చేర్చనున్నారు. ప్రధాన కూడళ్లలో ఆడిపాడిన తర్వాత స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయగా, ట్రాఫిక్ పోలీసులు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు.

క్రీడాకారులకు అన్యాయం

నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి



సమావేశంలో మాట్లాడుతున్న పాల్వాయి రవి

నల్లగొండ, అక్టోబరు 9: ఉపాధ్యాయుల నియామకాల్లో డీఎస్సీ-2024 ఎస్జీటీ పోస్టుల భర్తీలో స్పోర్ట్స్ కోటా క్రీడాకారులకు తీరని అన్యాయం జరిగిందని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్జీటీ పోస్టులలో స్పోర్ట్స్ కోటా కింద ఏడు పోస్టులకు 1:3 ప్రకారం 18మంది అభ్యర్థులను పిలిచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అందులో ఎవరినీ ఎంపిక చేయలేదన్నారు. అంతర్జాతీయ, జాతీయస్థాయిలో ఆడిన వారికే అవకాశం కల్పిస్తామని పేర్కొనడం ప్రతిభ గల క్రీడాకారులను విస్మరించడమేనన్నారు. జీవో 74లోని 107 ప్రకారం ఫాం-3, 4 ఇంటర్నేషనల్, నేషనల్ స్థాయిలో సర్టిఫికెట్లు ఉన్న క్రీడాకారులకు సైతం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసు, రాచకొండ రమేష్, సిరాజ్, విష్ణు, రాజ్‌కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరి సస్యరక్షణ కోసం అధికారుల సూచనలు పాటించాలి

- ఏడీఏ దేవ్‌సింగ్

అడవిదేవులపల్లి, అక్టోబరు 9: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఆశించే తెగుళ్లపై అప్రమత్తం గా ఉండి వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. మండలంలోని జీలకరకుంటతండాలో బుధవారం వరి పంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం వరిలో ఆకుచుట్టు పురుగు ఉధృతి అధికంగా ఉందని పేర్కొన్నారు. దాని నివారణకు ఇండాక్సార్ 200 ఎంఎల్ ఎకరానికి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 200 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, ఆకుముడత తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. ఆయన వెంట ఏఈవోలు మహేష్‌నాయక్, నరేష్ ఉన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న దేవ్‌సింగ్

భార్యతో గొడవ పడి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రాణం కాపాడిన పోలీసులు



పోలీసులతో వెంకటరాజు

శాలిగౌరారం, అక్టోబరు 9: భార్యతో గొడవ పడి ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నం చేయబోయిన వ్యక్తిని కాపాడారు నల్లగొండ శాలిగౌరారం పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన సింహం వెంకటరాజు వంట పనిచేస్తూ జీవనం గడుపుతు న్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారం రోజుల క్రితం వెంకటరాజు భార్యతో గొడవ పెట్టుకున్నారు. దీంతో భార్య ముగ్గురు పిల్లలను తీసుకొని తల్లిగారి ఇంటికి వెళ్లింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన వెంకటరాజు చనిపోవాలని నిర్ణయించు కున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ముందు నల్ల గొండలో ఉంటున్న తన మిత్రుడైన వెంకటేశంకు ఉరి వేసుకుంటున్నట్లు వీడియో కాల్ చేశారు. 'మీరు ఉరి వేసుకోవద్దు.. నేను వచ్చి మాట్లాడుతా' అని చెప్పాడు. వెంటనే వెంకటేశం 100కాల్‌కు ఫోన్ చేశాడు. స్పందించిన శాలిగౌరారం కానిస్టేబుళ్లు వి. నాగయ్య, సతీష్ వెంటనే వెంకటరాజు ఇంటికి చేరుకున్నారు. వెంకటరాజు ఆ సమయంలో ఇంట్లో లేడు. ఇంకా కొద్ది క్షణంలో ఇంటికి చేరుకున్న వెంకటరాజు పోలీసులను చూసి ఫ్యానుకు ఉరివేసుకునే ప్రయత్నం చేశాడు. దీంతో పోలీసులు ఉరివేసుకో వద్దని వారించారు. 100కాల్ చేసిన వెంకటేశం వెంకటరాజు ఇంటికి చేరు కున్నాడు. స్నేహితుడు, పోలీసులు కలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. వెంకట రాజును వెంకటేష్‌తో నల్లగొండకు పంపించారు.

డీసీఎంలో తరలిస్తున్న ఆవుల పట్టివేత

కట్టంగూరు, అక్టోబరు 9: అనుమతి లేకుండా తరలిస్తున్న ఆవులను నల్లగొండ జిల్లా కట్టంగూరు పోలీసులు బుధవారం పట్టుకున్నారు. మండల కేంద్రంలోని నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఎస్ఐ ఎం.రవీందర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేపట్టారు. ఆ సమ యంలో సూర్యాపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న రెండు డీసీఎం వాహనాలను తనిఖీ చేయగా వాటిలో 22ఆవులు, 32 ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్ కొండ వెంకన్నను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆనంద క్షణాలు..





తాము పడిన కష్టానికి ఫలితం లభించ డంతో నూతనంగా ఎంపికైన ఉపాధ్యా యుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. సీఎం రేవం త్‌రెడ్డి నుంచి హైదరాబా ద్‌లో ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు వారు బుధవారం నల్లగొం డలోని ఎన్జీ కళాశాల నుంచి బస్సుల్లో బయలుదేరారు.







యాదగిరీశుడి విమాన గోపురానికి

బంగారు తాపడం పనులు షురూ

● రాగిరేకులను చెన్నైకు తరలించిన అధికారులు ● బంగారం తాపడం పనులకు రూ.3.90కోట్ల వ్యయం ● మొత్తం 60కిలోలతో స్వర్ణతాపడం


రాగిరేకులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఈవో భాస్కర్‌రావు

యాదాద్రి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలోని విమాన గోపురానికి బంగారు తాపడం పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బుధవారం మంచి ముహూర్తం ఉండటంతో గోపురంకోసం తయారు చేసిన దేవతల విగ్రహాలతో కూడిన రాగి రేకులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఈవో ఎ.భాస్కర్‌రావు, ఆలయ అధికారుల పర్యవేక్షణలో చెన్నైకు తరలించారు. 2025 మార్చిలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నందున, ఈ బంగారు తాపడం పనులు 2025 ఫిబ్రవరి వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ బంగారం తాపడం పని మొత్తం 10వేల చదరపు అడుగులు ఉంటుంది. చదరపు అడుగుకు రూ.3900 చొప్పున ప్రభుత్వం మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్‌కు అప్పగించింది. బంగారం తాపడం చేసేందుకు మొత్తం రూ.3.90కోట్లు ఖర్చు కానుంది. ఇదివరకే రాగి రేకుల పని పూర్తికావడంతో వీటికి బంగారం తాపడం చేపట్టి, విమాన గోపురానికి అమర్చనున్నారు. ఈ బంగారు తాపడం పనిని మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్, చెన్నైకు అప్పగించారు. ఈ సంస్థ దేవాలయానికి సంబంధించిన ధ్వజస్తంభం, గర్భాలయం ముఖద్వారం పనులు చేపట్టింది. బంగారు తాపడం కోసం మొత్తం 60 కిలోల బంగారం అవసరం కాగా... విరాళాల ద్వారా 10.5 కిలోల బంగారం, రూ.20కోట్ల మేరకు నగదు సమకూరింది. ఈ నగదుతో 26 కిలోల బంగారాన్ని కొనుగోలు చేయనున్నారు. దేవస్థానానికి సంబంధించిన 13 కిలోల గోల్డ్‌బాండ్స్ వాడుకోనున్నారు. దేవస్థానం వద్ద రెండు కిలోల బంగారం, 776 కిలోల వెండిని భక్తులు విరాళాల రూపంలో అందించారు. బంగారం తాపడంకోసం వీటిని కూడా వినియోగించుకోనున్నారు. భక్తుల విరాళాలను వినియోగించుకునేందుకు గత నెల (సెప్టెంబరు) 27న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 51.5కిలోల బంగారం సమకూరగా, మిగిలిన 8.5కిలోల బంగారం కోసం ఈ మేరకు భక్తులు, దాతల నుంచి విరివిగా విరాళాలు వసూలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

వార్షిక బ్రహ్మోత్సవాల వరకు తాపడం పనులు పూర్తి చేస్తాం : బీర్ల


భువనగిరి అర్బన్: వచ్చే సంవత్సరం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల వరకు దివ్య విమాన రాజగోపురం తాపడం పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరికొండపై స్వర్ణతాపడం పనుల కోసం విగ్రహాల తరలింపుకు ఈవో భాస్కర్‌రావు, ధర్మకర్త నరసింహమూర్తితో కలిసి ప్రత్యేక పూజలు చేసి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో నంబరు 100 విడుదల చేసిందని తెలిపారు.

సరస్వతి అలంకరణలో దుర్గాదేవి

భువనగిరి అర్బన్, అక్టోబరు 9: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆరు రోజులుగా పర్వతవర్ధిని అమ్మవారి ఆలయంలో దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సరస్వతీ దేవిగా అమ్మవారు బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. త్రిశక్తి స్వరూపాల్లో మూడోశక్తి రూపం చదువుల తల్లి సరస్వతీ అమ్మవారి అవతారం. ఉదయం ప్రాతఃకాల పూజలు, అర్చనలు, పారాయణాలు, మహా సరస్వతీ పూజ, గాయత్రి జపాలు, లలిత సహస్రనామార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం అగ్ని ప్రతిష్ఠ, పూజ నీరాజన మంత్ర పుష్పాలు అర్పించిన అనంతరం సాయంత్రం శ్రీదేవి నవావరణ పూజ, సహస్రనామార్చన నీరాజనం, మంత్రపుష్పాలు, మహాసరస్వతీ స్వరూప సుమాసినీ పూజ, కుమారి పూజల అనంతరం అర్చకులు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

శాస్త్రోక్తంగా నిత్యపూజలు

స్వామివారి ప్రధానాలయంలో బుధవారం నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామిఅమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను అభిషేకరించి తులసీ దళాలతో సహస్రనార్చనలు జరిపారు. అష్టభుజి ప్రాకార మండపంలో స్వామిఅమ్మవారిని అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అంకార వెండి జోడు సేవలు, సహస్రనార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ నిత్య పూజలు కొనసాగాయి. శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.14,34,164ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. అర్చకులు ఆలయంలో అర్చకులు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఎస్పీఎఫ్ కమాండెంట్ ఎన్. శ్రీనాథ్, ఇన్‌స్పెక్టర్ కే. శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పిడుగుపాటుకు 12మేకలు మృత్యువాత

● వాగులో కొట్టుకుపోయిన నాలుగు మేకలు ● కాపరులకు త్రుటిలో తప్పిన ప్రమాదం

నేరేడుచర్ల, అక్టోబరు 9: పిడుగుపాటుకు గురై 12 మేకలు మృత్యువాత పడగా, మరో నాలుగు వాగులో కొట్టుకు పోయాయి. బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పులగంబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మూసొడ్డుతండాలో ఈ సంఘటన జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... మూసొడ్డుతండాకు చెందిన బాణోతు బాలు, బాణోతు హేమ్లా, బాణోతు సైదా తమ 27 మేకలను బుధవారం ఉదయం పొలం సమీపంలోని వాగు వెంట మేపుతున్నారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో వర్షం రావడంతో అన్ని మేకలు సమీపంలోని చెట్ల కిందకు వెళ్లాయి. వర్షం కురుస్తుండడంతో మేకలు అటూ ఇటూ పరిగెత్తుతుండడంతో వాటిని బాలు, హేమ్లా ఆ మేకలను చెట్లకిందకు పంపుతున్నారు. ఆ సమయంలో పిడుగు పడడంతో ఒక్కసారిగా మేకలన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. అందులో కొన్ని మేకలు వాగులో కొట్టుకుపోగా, 12 మేకలు మృత్యువాత పడ్డాయి. సమీపంలోనే ఉన్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి వచ్చారు. అప్పటికే బాలు, హేమ్లా కూడా పిడుగుశబ్దానికి కిందకు పడిపోయారు. వారు తేరుకొని లేచేసరికి మేకలు వాగులో కొట్టుకుపోతుండడంతో వాటిని రక్షించేందుకు వాగులోకి దిగారు. కొన్ని మేకలను రక్షించగా నాలుగు మేకలు కొట్టుకుపోయినట్లు బాధితులు తెలిపారు. బాణోతు బాలుకు చెందిన 10మేకలు, హేమ్లా, సైదాలకు చెందిన ఒక్కో మేక మృత్యువాత పడ్డాయి. సుమారు రూ.2.50లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ) నర్సయ్య సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుల నుంచి వివరాలు సేకరించారు.


మూసొడ్డుతండాలో పిడుగుపాటుకు గురై మృత్యువాత పడిన మేకలు

మేళ్లచెర్వు: మేళ్లచెర్వు మండల పరిధిలో రేవూరు గ్రామంలో బుధవారం సాయంత్రం పిడుగుపాటుకు ఆవు మృత్యువాత పడింది. మండల పరిధిలోని రేవూరు గ్రామానికి చెందిన జూనెబోయిన కొండలుకు చెందిన ఆవు మేతకు వెళ్లింది. పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు రూ.50వేల విలువ చేసే ఆవు మృతిచెందడంతో కొండలు కన్నీటి పర్యంతమయ్యారు.

తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక సర్దార్ పాపన్న

● శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్

శాలిగౌరారం, అక్టోబరు 9: తెలంగాణ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిలిచారని తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం బైరవునిబండ గ్రామంలో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని గౌడ సంఘం నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పాపన్నగౌడ్ స్ఫూర్తితో బహుజన జాతి అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. పాపన్న గౌడ్ సబండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పోరాడిన మహోన్నత వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పల్లె రవికుమార్, పంజాల జైహింద్‌గౌడ్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, చెరుకు సుధాకర్ గౌడ్, డాక్టర్ ఆలేటి శ్రీనివాస్‌గౌడ్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, మేకపోతుల నరేందర్, అయితగోని వెంకన్న, ఈదులకంటి యాదయ్యగౌడ్, గుజలాల్ శేఖర్ బాబు, కమ్మంపాటి శంకర్ గౌడ్, ఈదులకంటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్

అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య

చౌటుప్పల్ రూరల్ అక్టోబరు 9: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ పట్టణానికి చెందిన బాసరాజు నర్సింహ(62) కొంత కాలంగా పక్షవాతంలో బాధపడుతున్నాడు. ఇంట్లో మంగళవారం రాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ అర్ధరాత్రి మృతిచెందాడు. మృతదేహానికి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. నర్సింహ ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు.

స్తంభంపై నుంచి పడి వ్యక్తికి గాయాలు

మునగాల, అక్టోబరు 9: వీధిలైట్లు అమరుస్తుండగా స్తంభంపై నుంచి జారిపడడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో బుధవారం జరిగింది. దసరా పండుగ కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీధిలైట్లు వేసేందుకు ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన లంజపల్లి సైదులు లైట్లు వేసేందుకు కూలీగా వెళ్లాడు. విద్యుత్ సరఫరా నిలిపివేసి, స్తంభం ఎక్కి లైట్లు వేసే క్రమంలో వ్యవసాయ విద్యుత్ లైన్ 3ఫేస్ ద్వారా వీధి లైన్‌కు విద్యుత్ సరఫరా కావడంతో సైదులు విద్యుదాఘాతానికి గురై స్తంభంపై నుంచి జారి సీసీరోడ్డు పై పడిపోయాడు. సైదులు తలకు తీవ్ర గాయమైంది. దీంతె 108 అంబులెన్స్‌లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

చౌటుప్పల్ రూరల్, తిప్పర్తి, అక్టోబరు 9: పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఈ విషాదం నెలకొంది. చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణానికి చెందిన పుట్ట యాదగిరి(54) తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. పెట్రోలింగ్ వాహనంలో వీఐపీలకు ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి కేతేపల్లి మండలం నుంచి చౌటుప్పల్ మండలం పంతంగి వరకు పెట్రోలింగ్ వాహనంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు విధుల్లో ఉన్నారు. బుధవారం ఉదయం పంతంగి టోల్‌ప్లాజా వద్ద కాలకృత్యాలు తీర్చుకు నేందుకు వెళుతూ ఒక్కసారిగా కుప్పకూలారు. అక్కడేఉన్న సిబ్బంది వెంటనే సీపీఆర్ (హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య) చేసి చౌటుప్పల్‌లోని ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందారని తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. యాదగిరికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు జగదీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.


యాదగిరి(ఫైల్)

నిత్యపూజా కైంకర్యాలు

ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరుస్తారు
సుప్రభాత సేవ: ఉదయం 3.30నుంచి4.30వరకు
ఆరాధన: 4-4.30 వరకు, **బాలభోగం:** 4.30-5.15వరకు
నిజాభిషేకం: 5.15 నుంచి 6.15 గంటల వరకు
సహస్రనామార్చనలు: 6.15నుంచి 7గంటల వరకు
రాజభోగం: 12.00నుంచి ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 1-4 వరకు సర్వ దర్శనాలు.
తిరువారాధన: సాయంత్రం 7నుంచి7.0గంటల వరకు
సహస్రనామార్చన: రాత్రి 7.30నుంచి 8.15గంటల వరకు
రాత్రి నివేదన: రాత్రి 9:30 గంటల నుంచి 9:45 వరకు
శయనోత్సవ దర్శనం: 9.30- 9.45 ద్వార బంధనం
ఉచిత దర్శనం: ఉదయం 7 నుంచి 9 గంటల వరకు తిరిగి సాయంత్రం 5-7 రాత్రి 8.15-9 గంటల వరకు
వీఐపీ వేళలు: ఉదయం 9-10, సాయంత్రం 4-5వరకు..
భువనగిరి అర్బన్

చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.148	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.134	200	224

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	588.80 అడుగులు
టీఎంసీలు	308.4658
ఎడమకాల్వకు నీటి విడుదల	9,067
కుడికాల్వకు	10,200
విద్యుత్ కేంద్రం ద్వారా	26,187
సాగర్‌కు నీటి రాక	69,035
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	48,463 క్యూసెక్కులు

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	45.10 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	29,886
నీటి విడుదల	30,247

- మేళ్లచెర్వు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.31
ప్రస్తుత నీటి మట్టం	644.40 అడుగులు
టీఎంసీలు	4.46
ఇన్‌ఫ్లో	1498.71 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	1127,96 క్యూసెక్కులు

- కేతేపల్లి

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దవూర, అక్టోబరు 9: నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని చలకుర్తి క్యాంప్ జవహర్ నవోదయ పాఠశాలలో 9, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఆర్. నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 8, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30వ చివరి తేదీ అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 8, 2025న నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నవోదయ విద్యాలయ వెబ్‌సైట్‌లో ఫారం నింపి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష హిందీ, ఇంగ్లీషు మాధ్యమంలో ఉంటుందని, ప్రవేశ పరీక్షలో మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లీషు, గణితం, సోషల్ సైన్స్ నుంచి ప్రశ్నలు ఉంటాయని పేర్కొన్నారు.

నల్లబెల్లం స్వాధీనం

నూతన్‌కల్, అక్టోబరు 9: సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండల పరిధిలోని బిక్కుహేమ్లతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్సైజ్, సివిల్, పోలీసులు బుధవారం దాడులు నిర్వహించి సారా, నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మహేంద్రనాథ్, ఎక్సైజ్ సీఐ రజిత తెలిపిన వివరాల ప్రకారం... బిక్కుహేమ్లతండాతో పాటు బద్యాతండా, బోటికిందితండాల్లో సారా తయారు చేస్తున్న వారిపై ఇళ్లపై బుధవారం దాడులు చేసి 20 కిలోల నల్లబెల్లం, 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. 50లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐలు మూర్తి, జయప్రకాష్, సురేందర్‌జెనర్జీ పాల్గొన్నారు.


బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న పోలీసులు







దుర్గామాత దీవెనలు ఉండాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం


నార్కట్‌పల్లిలో దుర్గామాత మండపంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, అక్టోబరు 9: దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, నేను దేవీ భక్తుడిని.. మా ఇంటి దైవం దుర్గమ్మ అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నార్కట్‌పల్లిలోని 13వ వార్డు కనకదుర్గ కాలనీలోని దుర్గామాత మంటపం వద్ద బుధవారం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు. జగన్మాత దుర్గాదేవి దయ అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని దుర్గమ్మను దర్శించుకున్న తర్వాతే వేశానని తెలిపారు. దేవీ మాత ఆశీస్సులతో రాష్ట్రం, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకుపోతానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేత బండా సాగర్ రెడ్డి, అనిత దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల ఊశయ్య, బండా సాగర్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, దోసపాటి ప్రసాద్, చల్లా వాసుదేవ్, మట్టిపల్లి శ్రీను, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, రాధారపు బిక్షపతివిజయలక్ష్మి, వడ్డేగోని నర్సింహ, రామలింగం, ప్రజ్ఞాపురం సత్తి, రాములు, రఘు, గడ్డం పశుపతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని 2వ వార్డులో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహం వద్ద ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

చిట్యాల, అక్టోబరు 9: సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మునిసిపల్ చైర్మన్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. పురోహితులతో చర్చించి ఈ నెల 10వ తేదీన సద్దుల బతుకమ్మ, 12న దసరా పండుగను నిర్వహించుకోవాలని అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ కూరెల్ల లింగస్వామి, అఖిలపక్ష నాయకులు పోకల దేవదాస్, పొన్నం లక్ష్మయ్య, వనమా వెంకటేశ్వర్లు, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

మహిళలకు చీరలు, గజ్జెలు పంపిణీ

నల్లగొండ కల్చరల్, అక్టోబరు 9: పట్టణంలోని గొల్లగూడ ప్రాంతానికి చెందిన 27 మంది మహిళలు కోలాటం నేర్చుకున్నారు. బుధవారం ముగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి హాజరై వారికి చీరలు, గజ్జెలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అరాచకాలను అరికట్టడంలో విఫలం'

చిట్యాల, అక్టోబరు 9: మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి విమర్శించారు. చిట్యాలలో బుధవారం నిర్వహించిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణ, సంక్షేమంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వాలు పథకాలను రూపొందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పార్వతమ్మ, కొంపెల్లి శ్రీవేణి, అరుణ, గీత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

● ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్

నల్లగొండ, అక్టోబరు 9: ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్‌లకు రావాల్సిన ఐదు పెండింగ్ డీఏలను రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ లోపు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు గుజవెల్లి సత్యం, యాద వాసుదేవ్ డిమాండ్‌చేశారు.

నల్లగొండలోని పెన్షనర్స్ భవన్‌లో బుధవారం నిర్వహించిన సంఘం సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ డీఏలను వెంటనే విడదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. దసరాలోపు విడుదల చేయకపోతే, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని హెచ్చరించారు. అనంతరం 25మంది పెన్షనర్‌లకు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. సంఘం వైస్ ప్రెసిడెంట్ అంజనేయులు, రంగయ్య, రామలింగం, కృష్ణయ్య, జెల్లా పుల్లయ్య, రమేష్, మహబూబ్ హుస్సేన్, ప్రభాకర్, హజాం అలీ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల ఏర్పాటు అభినందనీయం

● వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

చిట్యాలరూరల్, అక్టోబరు 9: పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని విశ్రాంత ఉపాధ్యాయుడు కె.రాఫెల్, ఎస్ఐ నకిరేకంటి ధర్మ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు పోటీతత్వంలో పాటు ఐకమత్యం, స్నేహభావాన్ని మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారికి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ఉద్యోగ, ఉపాధిరంగాల్లో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నర్రా మోహన్‌రెడ్డి, బుర్రి రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, మేడి కృష్ణయ్య, రాచకొండ శ్యాంసుందర్, చింతపల్లి కృష్ణయ్య, బూరుగు శ్రీనివాస్, నర్రా లవేందర్‌రెడ్డి, బూరుగు రమేష్, నిర్వాహకులు నర్రా కిషోర్‌రెడ్డి, బూరుగు శ్రీనివాస్, లెంకల భాస్కర్‌రెడ్డి, బూరుగు సైదులు, చింతపల్లి వెంకన్న, నర్రా భీ్రంరెడ్డి, మేడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నార్కట్‌పల్లి: మండలంలోని ఏపీలింగోటం గ్రామానికి చెందిన మేడబోయిన జీవితకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.57వేల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో చెర్వుగట్టు ఆలయ మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, కాంగ్రెస్ నాయకులు భైరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, తండు సైదులు, కల్యాణ్‌యాదవ్, కిషోర్ పాల్గొన్నారు.







కష్టపడ్డారు.. కొలువు సాధించారు..

● డీఎస్సీలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులు


గీతాంజలి

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 9: పట్టణానికి చెందిన యువతులు డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన గీతాంజలి డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్), ఎస్జీటీ సాధించింది. గీతాంజలి గతంలోనూ గురుకుల, కేజీబీవీ, ఎస్జీటీ ఉద్యోగాలు సాధించింది. ఒకే ఏడాదిలో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన గీతాంజలిని కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందించారు.


కరుణ

● పట్టణానికి చెందిన దూపాటి కరుణ స్కూల్ అసిస్టెంట్ (సోషల్)లో బీసీ-బీ మహిళల విభాగంలో ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఎలాంటి శిక్షణ లేకుండా స్వశక్తితో చదివి ఉత్తమ ర్యాంకు సాధించిన కరుణను పలువురు విద్యావేత్తలు అభినందించారు.

చిట్యాల నుంచి 14 మంది....


సుంకరి సుధాకర్‌గౌడ్




గోపగోని స్వప్న


కుంభం రజిత

చిట్యాలరూరల్: చిట్యాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 14 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఇటీవల విడుదలైన డీఎస్సీలో పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ అధికారుల నుంచి నియామక పత్రాలను అందుకున్నారు. ఉరుమడ్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు సుంకరి సుధాకర్‌గౌడ్ (ఎస్జీటీ), బొడ్డు సంధ్య (ఎస్జీటీ), గుండ్రాంపల్లి గోపగోని శ్రీనివాస్ (ఎస్జీటీ), గోపగోని ఉజ్వల (ఎస్జీటీ), గోపగోని స్వప్న (ఎస్జీటీ), కుంభం రజిత (ఎస్జీటీ), ఎండి.ఆరీఫ్ (హెచ్‌పీటీ), గాదరి స్వప్న (స్కూల్ అసిస్టెంట్), రాచకొండ గాయత్రి(ఎస్జీటీ), 2008 డీఎస్సీ బ్యాచ్‌కు చెందిన ఏసిరెడ్డి రమాదేవి (ఎస్జీటీ), వెలిమినేడుకు చెందిన మస్కు విజయ (ఎస్జీటీ), కూరెళ్ల సింధు (ఎస్జీటీ), పెరిక లింగస్వామి (స్కూల్ అసిస్టెంట్), పెద్దకాపర్తికి చెందిన లలిత (ఎస్జీటీ)లు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. దసరా సెలవుల అనంతరం ఉపాధ్యాయ విధుల్లో చేరనున్నారు.

మొదటి ప్రయత్నంలోనే...


నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన గాదరి స్వప్న తన మొదటి ప్రయత్నంలో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది. ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ పోటీ పరీక్షల ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో సోషల్ సబ్జెక్టులో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించింది. గృహిణిగా, ప్రజా ప్రతినిధిగా ఆమె సేవలందించారు. స్వప్న గతం లో వార్డు సభ్యురాలిగా పనిచేశారు. కష్టపడి చది వి మొదటి ప్రయత్నంలోనే ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన స్వప్నను పలువురు అభినందించారు.


బ్రహ్మదేవర నరేష్

విధుల నిర్వహిస్తూ... సేవలందిస్తూ...

నకిరేకల్: నకిరేకల్ పట్టణానికి చెందిన బ్రహ్మదేవర నరేష్ డీఎస్సీలో ఉత్తీర్ణ సాధించి సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)గా ఉద్యోగం సాధించా రు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో కేతేపల్లి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాక లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ స్థాపించి ఆరేళ్లుగా నిరుపేద కుటుంబాలకు, అ నాథలకు సహాయం అందించడం, రక్తదాతలను ప్రోత్సహించడం, వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రతి నెలా చిన్నారులకు వైద్య సహాయం అందించటం చేస్తున్నారు. కష్టపడి చదివే వారి కోసం ఉ చితంగా స్టడీ హాల్‌ను ఏర్పాటు చేశారు. గతంలో ఉపాధ్యాయ కొలువుని త్రుటిలో కోల్పోయిన నరేష్ ఈసారి పట్టుదలతో చదివి విజయం సాధించారు. విధులు నిర్వహిస్తూ.. సేవలు అందిస్తూ ఉద్యోగం సాధించిన నరేష్‌ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.


నియామక పత్రాలు తీసుకునేందుకు నల్లగొండ నుంచి వెళ్లేందుకు సిద్ధమైన అభ్యర్థులు
















ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.8
****

ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 10 అక్టోబరు 2024



బంగారం తాపడం పనులు షురూ

● రాగిరేకులను చెన్నైకు తరలించిన అధికారులు
● బంగారం తాపడంకోసం రూ.3.90కోట్లు ఖర్చు

7



విమానగోపురానికి బంగారు తాపడం కోసం చెన్నైకి తరలిస్తున్న రాగిరేకులు

మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ

● రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
● జిల్లాకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జిల్లాకేంద్రం పరిధిలోని ఆర్జాలబావి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్‌ను పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, అక్టోబరు 9: రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా మూడు రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాలో ధాన్యం విక్రయించిన డబ్బులు జమ చేస్తామని రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవా రం జిల్లాకేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో గత సీజన్‌లో సైతం ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపు లు చేసినట్లు గుర్తు చేశారు. వానాకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బందులు కలిగినా, సెల్:9963407064కు తెలపాలన్నారు. ఎస్ఎల్‌బీసీ ఇంజన్ రిపేర్‌కు వస్తే అమెరికా నుంచి దానికి సంబంధించిన విడి భాగాన్ని తెప్పించామని, డిసెంబర్‌లో పనులు మొదలు పెట్టి రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ ఆలకుంట్ల నాగ రత్నంరాజు, మునిసిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పౌరస రఫరాల అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం : మంత్రి

నల్లగొండ స్పోర్ట్స్: క్రీడా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఖేలో ఇండియా ఉమెన్ ఖోఖో రాష్ట్రస్థాయి జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం జరిగిన ఎంపిక పోటీలకు ఉమ్మడి 10 జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన జూనియర్, సబ్ జూనియర్ విభాగంలో 30మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపికచేశారు. ఈ నెల 16, 17 తేదీల్లో తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక చేశారు.

ప్రజాపాలనలో ముందడుగు

» మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం » ఎమ్మెల్యే బీఎల్ఆర్

సేవే జీవిత లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన తాను ప్రజలు ఇచ్చిన అధికారంతో నియోజకవర్గ అభివృద్ధి కి మరింతగా కట్టుబడతానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజలు అచంచలమైన విశ్వాసంతో అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత పదినెలల కాలంలో పరిపాలనలో పారదర్శకత కోసం ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు సంబంధిత మంత్రిత్వ శాఖలకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల కాలంలో పాలనలో సమూల మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

- మిర్యాలగూడ

జాతీయతా భావం పెంపొందేలా..



విద్యార్థుల్లో జాతీయతా భావం పెంపొందించేలా గత ఆగస్టు 15న స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో 15వేల మంది విద్యార్థులతో కలిసి 100 అడుగుల జాతీయపతాకం ఆవిష్కరించుకోవడం జరిగింది. కార్యక్రమానికి ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిలతో పాటు విశిష్ట అతిధిగా జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనమడు పింగళి నరసింహారావును ఆహ్వానించి జాతీయతా విలువలను బోధించే ప్రయత్నం కొనసాగించామన్నారు. ఈ సందర్భంగా రైతన్నకు విద్యానేత్రం అనే వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు చెప్పారు. దేశానిక అన్నం పెట్టే రైతుల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ప్రత్యేకమైన పాఠశాలను నిర్మించి సైనిక్‌స్కూల్ మోడల్‌గా నిర్వహించేలా దాతలతో చర్చించి నిర్ణయించడం జరిగింది. రైస్ మిల్లర్స్ నిర్వాహకులు తమ సంపాదనలో 1 శాతం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వెచ్చించేలా బడుల దత్తత కార్యక్రమానికి అంకురార్పణ చేసినట్లు తెలిపారు. దత్తత కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు, మరుగుదొడ్లు, మధ్యాహనం భోజన షెడ్లు, క్రీడా సామాగ్రి, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాల ఏర్పాటు చేసేవిధంగా చర్చించడం జరిగిందన్నారు. మత్తుకు యువత బానిస కాకుండా గంజాయి, గుట్కా, నిషేధిత మాదక ద్రవ్యాల నివారణ, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఫిర్యాదుల స్వీకరణ

సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేగా తాను తూచ తప్పక పాటిస్తూ క్యాంపు కార్యాలయంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు స్వీకరిస్తూ తక్షణ పరిష్కారం కొరకు సంబంధిత శాఖాధికారులను ఫోన్‌లో సంప్రదించి సమస్య పరిష్కారమయ్యేలా చూడటం జరుగుతుందని అన్నారు.

లక్ష మొక్కల లక్ష్యం

పారిశ్రామికీకరణ చెందిన మిర్యాలగూడలో పర్యావరణ పరిరక్షణకు నియోజకవర్గవ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రతి రైస్‌మిల్లు యజమాని 250 చొప్పున మొక్కలు నాటి పరిరక్షణ బాధ్యత తీసుకున్నారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రారంభమైతే సాధారణ ఉష్ణోగ్రతల కన్నా అదనంగా 2 సెంటీగ్రేడ్ల వరకు ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉన్నందున వాతావరణ సమతుల్యతకు విరివిగా చెట్లు నాటే కార్యక్రమం చేపడుతున్నారు.

అండర్ పాస్‌ల నిర్మాణానికి రూ. 180 కోట్లు

పట్టణం చుట్టూ విస్తరించిన నార్కెట్‌పల్లి-అద్దంకి రహదారిపై రోడ్డు క్రాసింగ్‌లు, జంక్షన్ల వద్ద రోడ్డు ప్రమాదాల బారినపడి ఇప్పటివరకు 400మందికి పైగా మృతిచెందారు. ప్రమాదాల నివారణకు రామచంద్రగూడెం వై జంక్షన్, నందిపాడు ఎక్స్‌రోడ్, చింతపల్లి, ఈదులగూడెం చౌరస్తాల వద్ద వెహికిల్ అండర్‌పాస్‌ల నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవతో రూ.180 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ రఘువీర్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి అధిక నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని అన్నారు.

● ఉత్పత్తి దిశగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్



పర్యావరణ అనుమతులు రాక నిర్మాణపనులు నిలిపివేసిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంటు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు సాధించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉత్పత్తి సాధించేందుకు ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు పవర్‌ప్లాంట్‌ను సందర్శించి సం బంధిత అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. 800మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లకు ట్రయల్‌రన్ నిర్వహించి మరో 6 నెలల్లో వైటీపీఎస్ పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



ఇది నా పట్టణం, ఇది నా ఊరు అనే స్వంత భావన కలిగేలా నేను - నా మిర్యాలగూడ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద విద్యార్థులు,యువకులు, పట్టణ ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు శాఖ ల ఉద్యోగులు,రాజకీయ నేతలు సమిష్టిగా ముందుకు వ చ్చి

● నేను-నా మిర్యాలగూడ

మున్సిపల్ పారిశుద్య కార్మికులతో కలిసి పారిశుద్యాన్ని మెరుగుపరిచి, పరిశుభ్రతను పాటించడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవాలనే తలంపుతో కార్యక్రమాన్ని రూపుదిద్దినట్లు తెలిపారు. పట్టణంలో నివసిస్తున్న లక్షపైచిలుకు జనాభాకు తోడు రోజుకు 25 వేలమందికిపైగా వర్తక, వాణిజ్యం, వైద్యం,విద్య తదితరాల కోసం పట్టణానికి వచ్చిపోయే ప్రజల రద్దీతో వీధులు చెత్తాచెదారంతో ఉం డకుండా స్వచ్ఛత వైపు కదిలి ప్రజలు ఎవరికి వారే స్వ చ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించే కార్యక్రమాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

ADVT



పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో ప్రాధాన్యం

● పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్

దేవరకొండ, అక్టోబరు 9: టీపీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో నాంపల్లి మండలానికి ప్రాధాన్యత లభిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్ అన్నారు. నాంపల్లి మండలంలో బుధవారం నిర్వహించిన పీఆర్‌టీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన టీపీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నాంపల్లి మండలానికి చెందిన నక్క యుగేందర్ పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శామల కిరణ్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నక్క యుగేందర్, శామల కిరణ్, సారంగి సైదులును ఆయన సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి మేకల జానారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రఘువర్ధన్‌రావు, బాలాజీ, కర్నాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్

దేవరకొండలో రావణాసుర సంహారానికి ఏర్పాట్లు

● స్థలాన్ని పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ

దేవరకొండ, అక్టోబరు 9: దేవరకొండ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో దసరా వేడుకలు, రావణాసుర సంహార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బుధవారం మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పగిడిమర్రి రఘురాములుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి నక్క వెంకటేష్, కోశాధికారి శిరందాసు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


కళాశాల మైదానంలో ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నిర్వాహకులు



అంబేడ్కర్ ఆలోచనలను అమలుచేసిన కాన్షీరాం

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 9: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని అమలుచేసిన మహనీయుడు కాన్షీరాం అని సోషల్ వర్కర్ డాక్టర్ జాడి రాజు అన్నారు. కాన్షీరాం వర్థంతి సందర్భంగా బహుజన నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన ఘనత కాన్షీరాంకే దక్కుతుందన్నారు. అనంతరం సర్దార్ పాపన్న, జ్యోతీరావుపూలే, దొడ్డి కొమరయ్య, కొమరంభీం, కొండా లక్ష్మణ్‌బాపూజీ, చాకలి ఐలమ్మ తదితరులకు నివాళులర్పించారు. మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, దళిత సంఘాల నేతలు మాద్గుల శ్రీనివాస్, వస్కుల మట్టయ్య, చేగొండి మురళీయాదవ్, పరశురాములు, ఈశ్వరయ్య, సైదులు, అంజయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, మధుకుమార్ పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడి నియామకంపై పునరాలోచించాలి

గుర్రంపోడు, అక్టోబరు 9: గుర్రంపోడు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి నియామకంపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పునరాలోచించుకోవాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఇటీవల దర్వేశిపురంలో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో కొంతమంది అధ్యక్షుడిగా తిరుపతిరావును ప్రకటించడాన్ని వారు ఖండించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌లు హాజరై నూతన కమిటీని నియమించాలని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, మునుకుంట్ల రాజేష్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, కురుమారెడ్డి, మారం గోపాల్‌రెడ్డి, చంద్రమౌళి, కన్నెబోయిన అంజయ్య, అయితగోని కృష్ణగౌడ్, యాదయ్య, సైదిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.


గుర్రంపోడులో సమావేశమైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

ఘనంగా ధర్మ స్టూడెంట్ యూనియన్ వార్షికోత్సవం

హాలియా: ధర్మ స్టూడెంట్ యూనియన్ మొదటి వార్షికోత్సవంతో పాటు కాన్షీరాం వర్థంతిని బుధవారం హాలియాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ స్టూడెంట్ యూనియన్ నల్లగొండ జిల్లా కన్వీనర్ పెరిక సురేష్ మాట్లాడుతూ పూలే, అంబేడ్కర్ ఉద్యమ పోరాటస్ఫూర్తితో అట్టడుగు, అణగారిన వర్గాల కోసం పోరాడారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తేలపాటి అన్నమయ్య, ఆడెపు సిద్ధు, తరుణ్, శంకర్, చందు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

త్రిపురారం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి బుధవారం ఎంపీడీవో విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రకుమార్ దుస్తులు పంపిణీ చేశారు. దసరా పండుగను పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులందరికీ పండుగ కానుకగా గ్రామ పంచాయతీ నిధులతో దుస్తులు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రాజు, వల్లపుదాసు సైదులు, రాజేష్, మట్టయ్య, ముత్తమ్మ, భైరం లక్ష్మమ్మ, జాను, సత్తిరెడ్డి, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.



















బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ

కొండమల్లేపల్లి, అక్టోబరు 9: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి చంద్రమౌళీశ్వరస్వామి అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ ఎలిజాల నర్సింహ, బీజేపీ మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్, నాయకులు చెనగోని శివగౌడ్, పగిళ్ల సాయి, రాశిక సాయికుమార్, బుర్రి నాని, రాజ్ తరుణ్, గోపి, విశాల్, అరవింద్, సాయి కుమార్, కార్తీక్, పవన్, బన్నీ, శివ తదితరులు పాల్గొన్నారు.











ఆర్యవైశ్యులను గుర్తించాలి

చింతపల్లి, అక్టోబరు 9: ఆర్యవైశ్యులను సామాజిక, రాజకీయరంగంలో రాణించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. చింతపల్లి వెంకటేశ్వరనగర్‌లో దుర్గామాతకు బుధవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి ప్రభుత్వం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్, పూరె సురేష్, మాస భాస్కర్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి

చింతపల్లి: సమాజంలోని ప్రతి ఒక్కరూ హిందూ ధర్మపరిరక్షణ కోసం కృషి చేయాలని గాయత్రి పీఠం వ్యవస్థాపకుడు కొవ్విడి సాయిబాబాశాస్త్రి అన్నారు. మండలంలోని వెంకటేశ్వరనగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతకు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదానం చేశారు.

